# ఆత్మబలి

శ్రీ భీమశెట్టి వెంకటసుబ్బారావు

"అన్నయ్యా!"

సుబ్బారావును చూసి చూడగానే, తెగిన అనకట్టలా, పెల్లుబికిన దుఃఖంతో, "బావుయ" మంది సునీత.

క్షణం పేరు మాటలాక, నిశ్చేష్టతతో నిలువరించిపోయారు సుబ్బారావు. శైల సంస్కారమ లేక రంగుమారిరేగిన ఇంత లాలు ఉబ్బిన కళ్ళు, చెదిరిపోయిన, ఎర్రటి తుంపుమబొట్టు కళావిహీనమైవున్న మొహం, లోని చేతులు, నీరసించిన దేహంతో విధి చేతిలో నలిపి నివరబడ్డ కుసుమంలాఉందామె.

సునీత నా స్థితిలో చూసిన సుబ్బారావు గుండె నిలువునా నీరయ్యింది.

"విన్నానమ్మా...అంతా విన్నాను. వారం రోజుల్లో ఎంత ఘోరం జరిగింది. వెళ్ళేప్పుడు నవ్వుతూ రైలెక్కించిన మనిషి, తిరిగొచ్చేం తరలో ఇలా మాయ మౌ తా డని కలలో కూడా ఊహించలేదమ్మా! నిన్ని స్థితిలో చూస్తున్న నా మనస్సెలా కొట్టుకుంటుం దంటే..." పూడుకుపోయిన గొంతు, అపై మాటల్ని రానివ్వలేదు.

"నా మానస నన్నొదిలి, వారి బ్రతుకు వారువెళ్ళమార్చుకుపోయారు. కాంతిశి లేని దీపాన్ని చేసి పోయారు. ఈ బ్రతుకు చీక టిలో ఆ వట్టి దీపమున్నా ఒకటే పోయిన ఒకటే. పో వ ట మే మంచిదన్నయ్యా!" చెక్కిళ్ళపై కన్నీళ్ళు జాలువారు తుండగా పలికింది.

"అమ్మా సునీతా! ఏం మాటలమ్మా అవి?" గాభరా పడ్డాడు సుబ్బారావు.

"అవు నన్నయ్యా! నా బ్రతుకే చీకటై నప్పుడు. దానిలో గుడ్డిగా దేవుళ్ళాడటం వృథాప్రయాస. చేద శే గిన తరువాత, బాటితో నీళ్ళు చేదటం కష్టం,"

"తెగిన తాడుని చూస్తూ విచారించడం వివేకలక్షణం కాదు. పడిన చేదకోసం ప్రయత్నించి పాడించడం మానవ లక్షణ మమ్మా."

"హుం" విరాశాపూరితమైన నిశ్వాస నొక దాన్ని వదిలింది సునీత. తాడులేనిబొంగరం లాంటి ఈ జీవితా న్నెందుబ్రిస్పాలి? ఎలా బ్రిస్పాలన్నయ్యా ..... ఎలా బ్రిస్పాలి?" భయంకర ఆగాధంలాంటి భవిష్యత్తునిచూసి, బేజారౌతోంది సునీత.

"అమ్మా...సునితా...తల్లీ! అలా ఏడ్వ కమ్మా. అధికంగా ఏడిస్తే గుండెనగులు తుంది." కనుకొంతలనుదాటి రాదోయే కన్నీ టిని బలవంతగా ఆపుకుంటూ, అన్నాడు సుబ్బారావు. "పడినే ఆ కుర్రాడికోసం, కదిలాడే ఈ ప్రేరెడు పిల్లకోసమన్నా నీవు బ్రతకాలి. తనఆదర్శాలతో సంపదురాచారా లనెడి అడుగోడల్ని చేదించిన ఆదర్శయువకు డైన మూర్తి భార్యవైయుండికూడా ఇలా జీవితానికి భయపడడం భావ్యం కాదమ్మా. చూడు...రెక్కలొరాని ఆ పిల్లల్ని చూడు. వాళ్ళనివెంచి. పెద్దచేసి, బరువుబాధ్యతలను ఒప్పగించాల్సిన బాధ్యతనీది. ఈ బరువు నీవెలాగూ మోయకతప్పదు."

"ఎలా అన్నయ్యా! ఎలా పోషించను వీళ్ళని. ఒంటరినుకిని పెనకేస్తున్నా ఆధారం ఉందా, అంటే అదీలేదు. నిగ్గుతీసే చిల్లర పోట్లాటకన్న, ఈ కుటుంబ పిల్లలాకడైన పతనమయ్యిందిలో దిగుమన్నాను, మనగడతప్ప ఈదేశ క్తి నాలోలేదు. అంతే నన్నయ్యా... అంతే." కన్నీళ్ళు తుడుచుకుంటూ, దుర్డ కంతంతో పలికింది సునీత.

"మాడమ్మా! నీవలా దిగులు పడితే కేసేం లేదు. ధైర్యంగా వుండు. వేడి నీళ్ళకు, ఉన్నీళ్ళ తోడన్నట్లు, ఫ్యాక్టరీ ద్వారా కొంత సహాయం వచ్చే ఏర్పాటు చేస్తాం...దిగులు పడక,ఆ పిల్లల్ని ఓదార్చు" ఎడారిలాంటి జీవితంలో ఒ యా సి స్సు లు వృష్టింప ప్రయత్నిస్తున్నాడు తమ.

చిక్కుమొగంతో తల్లివంకే, సుబ్బారావు వంక మార్చిమార్చి చూస్తూ, కదిసికే నీడు కార్చే స్థితిలో ఉన్న ఆ ఇద్దరి బిడ్డల్ని, గుండెలకు హత్తుకొని, మౌనంగా రోదింప సాగింది...ఆ దృశ్యాన్ని చూసి, ఇంక అక్కడ నిలవలేక పోయాడు సుబ్బారావు, చెదిరిన గుండెను చిక్కబట్టుకుని, "వస్తా నమ్మా...నువ్వేమటుకు ధైర్యంగా ఉండు" అని లేచాడు.

మలువుతిరిగి, రోడ్డుమీదకొచ్చాడు సుబ్బారావు. భారంగా ఇంటివైపు నడవసాగాడు. మెదడంతా ఆలోచనల్లో నిండింది.....

ఎంతటి దురదృష్టవంతుడు తను! ప్రాణానికి ప్రాణాన్నిచ్చే మిత్రుడ్ని పోగొట్టుకున్నాడు తను. నిన్నమొన్నటివరకూ నవ్వుతూ తిరిగిన మనిషి. మూడురోజుల్లో పట్టిపాలయ్యాడు. సజ్జనుడు, సౌమ్యుడూ, ఆదర్శవాది. నడి కాడుకూడా దాటిదాటని మూర్తికి అకాల మృత్యువా! అయినా నా పిచ్చిగాని, చావుకు కూడా సమయానమయాతున్నాయా? అబ్బా... మృ త్యు వె ం త టి భ య ం క ర మై నదీ! పాపం! సునీత తనజీవితాన్నిక ముందే వెళ్ళమా డ స్తుం దో, ఏమో! మొగదిక్కుండికూడా కటకటలాడే ఈ గడ్డురోజుల్లో ... తాను బ్రతుకుతూ ... ఇద్దరి పిల్లల్ని బ్రతికిస్తూ, సంసారం ఈడా లంటే నరకయాతనే- ఆడకూతు రెంతకని ఈడుకురాగలదు! పిల్లలిద్దరూ ఎనివాళ్ళేనూ, కాబట్టి మేనేజర్‌తో సంప్రదించి, సంస్థ తర పున కొంత సహాయం వచ్చేట్టుఅయినా చూడాలి. కనీసం ఆప్పులన్నా పూర్తిగా తీరు తాయి! ఆలోచనభారంతో హృదయం బరు వెక్క సాగింది.

ఆ పట్టణంలోని ఫ్యాక్టరీలో సుబ్బారావు, మూ ర్తి, కార్మికులు 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో ప్ర ము ఖ నాయకులందరూ నిర్బంధింపబడటంచేత, దేశం అట్టుడికి పోతున్నస్థితిలో, అ రోజుల్లో ఫ్యాక్టరీలో అడుగుపెట్టాడు సుబ్బారావు. అంటీ అంటని తడువుతో, పొట్టచేతబట్టుకుని చేరిన తనకు ఆ వాతావరణం అంతా కొత్తగా అగు పడింది, అ లాంటి స్థితిలో కలసిన మూర్తి, సహనంతో అన్నీ వివరిస్తూ, తన ఆదర్శభావాలతో సుబ్బారావు మనసు నాకట్టు కున్నాడు. అప్పటి నుండి ఒకళ్ళనొకళ్ళు విడలేని స్థితి కొచ్చారు, మూర్తి భార్య సునీత. అనుకూలవతి. విశాలహృదయ. సుబ్బారావు కనవడితే చాలు, నోరారా "అన్నయ్యా" అని పిలిచేది. ఆ పిలుపులోని మధురత్వానికి వరవశంచి పోయేవాడు సుబ్బారావు. సోదరి ప్రేమను నోచుకోలేక పోయిన సుబ్బారావు, సునీతద్వారా, అలోటు భర్తీ చేసుకున్నాడు.

మూర్తి ఆ ఫ్యాక్టరీలో సీనియర్ వర్కర్లలో ఒకడు. అయితేనేం, ఎదుగూ బొదుగూలేని జీతంతో అప్పుచేసి పప్పుకూడు తింటూ, భార్య ఇద్దరు పిల్లలను ఈడు కొస్తూ, ఎప్పుడూలేని చిదునవ్వులతో ఉల్లా సంగా వుండటానికి ప్రయత్నిస్తూం టాడు, అ ద ర్శ వా ది, వీరైనప్పుడల్లా, తన భావాలను తోటి మిత్రులతో చెప్పి, చర్చిస్తూంటాడు. అలాంటి సౌమ్యుడు, సుబ్బారావును ఏదో పని మీద ఊరు సాగనంపిన మూడోనాడు, ఫ్యాక్టరీలోనే ప్రమాదానికి గురై, దారుణంగా దగ్ధమైపోయాడు. సుబ్బారావు వచ్చి చూసేవ్యటికి అతని సమాధి దర్శన మిచ్చింది. ఆ వార్త ఎంతగా కలచివే దంటే, ఆ క్షణం దాదాపు పిచ్చివానిలాగే అరిచాడు సుబ్బారావు. అది కలా, నిజమా అని దృవపరచుకోటానికి దాదాపు ఒక రోజు పట్టింది. వెంటనే సునీత స్థితి ఊహించి, వోదార్పడానికి వచ్చారు.

పువ్వుల్లో పుట్టి, పువ్వుల్లో పెరిగిన వ్యక్తి సుబ్బారావు. తనకు ఊహ తెలిసినప్పట్నుం డి సంసారం, దన్నగా అణగారిపోసాగింది. తండ్రి కాగుళ్ళకు,తన జాలయిడుగుళ్ళకు, ఇద్దరక్కల పెళ్ళిళ్ళకు అర్పయి, కళ్ళెదుట శూన్యం పేళ్ళాడ సాగింది. పువ్వులమీద ఈళ్ళో కట్టెమ్మదానికి ఇష్టపడక, కొత్త భార్యతో లేచావాడని కాపురం పెట్టాడు. తనే మన్న పెద్దవదువులు చదివాడా ఈళ్ళేల దానికి ఇ వింది కొడ్డి. ఎ లా గో తివ్వల వడి లేద్ పని నేర్చుకున్నాడు! పనిచేస్తూ, తిని తినకా, గుట్టుగా కాపురం చేస్తున్నాడు. అడుగు అతని అర్ధాంగి, సంసారాన్ని చికాకులపాలు కాకుండా, లేమినే ఒక కలిమిగా భావించినట్లు నడుకుపోతోంది. అతను మటుకు కాలానికి ఎదురీదలేక, కొట్టుకుపోతున్నాడు, ఇంతమటుకు కడుపు కట్కిన పేనుల్లా పని చేస్తున్నారు వాళ్ళు.

సుబ్బారావు చేరిన తరువాత దాదాపు మూర్గురు వ్యక్తులు ప్రమాదానికి గురయ్యారు వారిలో ఒకరు జరిపోయారు, ఒకవ్యక్తికాలు పోగొట్టుకొని,అపూరు వాదిలి వెళ్ళిపోయారు. ఇంకొకరు చెయ్యి పోగొట్టుకుని, ప్రతి వస్తు తాకిఖున వచ్చి, అణా, బేడా, అడుక్కు పోతుంటాడు వారికి. ఫ్యాక్టరీ తరపున ఏవన్నా సహాయం చేస్తారేమోనని ఆశించిన సుబ్బారావుకు ఆశాభంగమయ్యింది. అ దే ప్రభుత్వసంస్థ అయితే కనీసం ప్రావిడెంటు ఫండు అంటూ కొంత సహాయం నీనియ రీ విబిట్టి వచ్చేది. ఆ రూల్సేవీ లేవు. అని అడగటానికి "యూనియన్" అనేది లేదు. ఇక మేనేజ్‌మెంటును అడిగేదెవడు? ఈ విషయంలో సుబ్బారావు ఒకసారి, రెండు సార్లు అడుగుదా మనుకున్నాడు. ఎలా? ఏమని అడగాలో తెలియలేదు. మేనేజర్, జనరల్ మే నే జ ర్ తో మాట్లాడాలంటే ఒణుకు. కొందరు ఇతర ఫ్యాక్టరీలోని వాళ్ళుకూడా తనకిలాంటి కొన్ని విషయాలు చెప్పారు. వాళ్ళకి తన అభిప్రాయాల్ని వివరించారు. రైల్వే వర్కర్స్‌కి యూనియన్ వుంది, సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్‌కి యూనియన్‌వుంది. అలానే తమ ఫ్యాక్టరీ లోకి కూడా ఒక యూనియన్ వుండాలనేది సుబ్బారావు ఆలోచన. ఈ విషయం అందరికి తెలిసేదెలా? 'యూనియన్' అంటే మేనేజ్‌మెంట్‌కు వ్యతిరేకమనీ, వ్యతిరేకిస్తే ప్రతికి బట్టకట్టలేమని వాళ్ళభయం. యూనియన్ అంటే ఐక్యమత్యమని ఐకమత్యమే బలమనీ, యూనియన్ ఉంటే వర్కర్స్ తమకు జరిగే అన్యాయాన్ని మేనేజ్‌మెంటుతో సంయుక్తంగాని వేదించుకొని శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చు. అంతే కాని ఇందులో వట్ట విరుద్ధం, తిరుగు బాటు ఏమీ లేదు! వారికి తెలియ జెప్పదెలా? ఇప్పుడు తన మూర్తి ప్రమాద వాత్తు న ని పో యా డు. అ త ని దిక్కులేని కుటుంబం తనకు తెలుసు. కాబట్టి తను ఇప్పుడన్నా క్షమించుకని, చేతనైనంత వరకు ఈ వ్యవహారాన్ని పరిష్కరించాలను కున్నాడు సుబ్బారావు. తిన్నగా మేనేజరునే అడగాలనినిశ్చయించుకున్నాడు లేనిదైర్యాన్ని కూడా గట్టుకున్నాడు వెళ్ళాడు.

"అతడు మన సంస్థలోవిధాడే, అక స్మాత్తుగానే పోయాడు, ఆ సంగతి మాకు నరే నిర్ధమై ఇక ముందన్నా ఈ అన్యాయం జరుగకవిధ్వకుండా చూడాడానికే నిశ్చయించు కున్నారు.

"అలాగే సార్! కలవ్..." అని బయట ఎడ్డాడు.

వస్తూంటే, ఎదురుగుండా దంద్రం కలి సాడు. "ఏం బ్రదర్? ఏవన్నాడు మేనేజర్ గారు?" కుతూహలంతో ప్రశ్నించాడు.

"రేపు జనరల్ మేనేజర్ సమక్షంలో ఆలోచిస్తారట..." టూ కీ గా చెప్పాడు. తెల్లమొగం వేసాడు. సాగిపోతున్న సుబ్బారావును చూసి, దంద్రం.

* * *

సాయంత్రం 5.30 అ వ్వా స్తో ంది. పార్కులో కూర్చుంటే, పిచ్చిపిల్లగాలులు మనిషికి మనుషులకు అహ్లాదాన్ని కలిగిస్తు న్నాయి పిట్టల కలకల ధ్వనులో. ప్రకృతినే వున్న సెంటర్‌లోని వాహనాలధ్వనులు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌లా వినిపిస్తోంది. ప్రకృతిని చూసి ఆనందస్తోన్న దంద్రం సుబ్బారావు ఆలోచనల్లో కొట్టుకుంటం గమనించాడు.

"ఇదంతా చూస్తుంటే మనం మేనేజ్ మెంటుకు వ్యతిరేకంగాపోతున్నామనిపిస్తోంది. ఇది ఎలాంటి విష మరణామంతో దారి తీస్తుందో?" ఇదే సమయమనుకుని తనలో రేకి ఇద్దామన్నా వాడ్ని అడుకునేదిక్కులేదు..

సుబ్బారావు ఆలోచనల్లో మునిగి పోయాడు. ఆ రోజు ఇంటికి వెళ్ళేప్పటికి సునీత ఎదురుచూస్తూ వుంది. ఆ రోజు ఆ ఇద్దరూ ఎంతో తిరుగుబాటుగా సిగరెట్ పీలుస్తూ, పైన ఎంతో తిరుగుబాటుగా రివాల్వింగ్ చైర్‌లో కూర్చున్న మేనేజర్ రాజారావుగారు ప్రశ్నించారు.

"ఆ అమ్మాయికి నా అనే వాళ్ళుఎవరూ లేరు. వున్న ఇద్దరుపిల్లలు చాలాచిన్నవాళ్లు. చుట్టు అప్పులూ ప్రమాదవాత్తు జరిపోయారు కాబట్టి ఏదోకొంత సహాయంచేయడం మన సంస్థ ధర్మం" వచ్చే వణుకును సాధ్యమైనంతగా అపుకుంటు వినయంగా చెప్పాడు సుబ్బారావు.

"అంటే...?"

ఆ ప్రశ్నకు కొద్దిగ తత్తరపాటు పడ్డాడు సుబ్బారావు. మనుగులో గ్రుద్దులాపెంద కన్నాడు.

"మరేంలేదుసార్! ప్రస్తుతం వారికుటుం బం తేరుకుంటానికి కొంత డబ్బు సహా యాన్ని సంస్థ తరపున యేర్పాటు చేయాలని మనం."

సుబ్బారావుని నఖశిఖ పర్యంతం అవలో కించాడు ఆశ్చర్యంతో మేనేజర్ రాజారావు గారు-

"కొంతంటే ఎంతని నీవుద్దేశం?" అంతా అతని నోటితోనే చెప్పించాలనికాబోలు ప్రశ్నించాడు.

"మూర్తికున్న సర్వీస్‌నుబట్టి సామాన్యంగా ప్రభుత్వ సంస్థల్లో అయితే ఎలాలేదన్నా రెండువేలు ముట్టేది. మనకారూల్స్ లేవు కనుక కనీసం అయిదు వందలన్నా యిప్పించాలని నా అభిప్రాయం. అవీ వర్కింగ్ అవర్‌లో. ప్రమాదవాత్తు జరిగి పోయాడు కనుక..."

రాజారావుగారి కృకుటి ముడివడింది.

"చూడు మిస్టర్ సుబ్బారావ్! ఇది నీ వొక్కడి అభిప్రాయమా? లేక..."

"మన వర్కర్స్ అభిప్రాయంకూడా అదే..."

"అర్థమైంది... ఇది పరిహారం విషయం కనుక, రేపు జనరల్ మేనేజర్‌వి వివిపిస్తాను. అప్పుడు ఆలోచిద్దాం..."

గతుక్కుమన్నాడు సుబ్బారావు. మేనేజర్ అర్థంచేసుకుని. పరిష్కరిస్తాడను కున్నాడు సుబ్బారావు. తిన్నగా మేనేజరునే అడగాలనినిశ్చయించుకున్నాడు లేనిదైర్యాన్ని కూడా గట్టుకున్నాడు వెళ్ళాడు.

"అతడు మన సంస్థలోవిధాడే, అక స్మాత్తుగానే పోయాడు, ఆ సంగతి మాకు నరే నిర్ధమై ఇక ముందన్నా ఈ అన్యాయం జరుగకవిధ్వకుండా చూడాడానికే నిశ్చయించు కున్నారు.

"అలాగే సార్! కలవ్..." అని బయట ఎడ్డాడు.

వస్తూంటే, ఎదురుగుండా దంద్రం కలి సాడు. "ఏం బ్రదర్? ఏవన్నాడు మేనేజర్ గారు?" కుతూహలంతో ప్రశ్నించాడు.

"రేపు జనరల్ మేనేజర్ సమక్షంలో ఆలోచిస్తారట..." టూ కీ గా చెప్పాడు. తెల్లమొగం వేసాడు. సాగిపోతున్న సుబ్బారావును చూసి, దంద్రం.

* * *

సాయంత్రం 5.30 అ వ్వా స్తో ంది. పార్కులో కూర్చుంటే, పిచ్చిపిల్లగాలులు మనిషికి మనుషులకు అహ్లాదాన్ని కలిగిస్తు న్నాయి పిట్టల కలకల ధ్వనులో. ప్రకృతినే వున్న సెంటర్‌లోని వాహనాలధ్వనులు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌లా వినిపిస్తోంది. ప్రకృతిని చూసి ఆనందస్తోన్న దంద్రం సుబ్బారావు ఆలోచనల్లో కొట్టుకుంటం గమనించాడు.

"ఇదంతా చూస్తుంటే మనం మేనేజ్ మెంటుకు వ్యతిరేకంగాపోతున్నామనిపిస్తోంది. ఇది ఎలాంటి విష మరణామంతో దారి తీస్తుందో?" ఇదే సమయమనుకుని తనలో రేకి ఇద్దామన్నా వాడ్ని అడుకునేదిక్కులేదు..

"మనమేం తప్పుచేయటం లేదు గా? ప్రమాదవాత్తు పోయిన కార్మికుని దిక్కు లేకుండుటానికి. అతని సర్వీసును బట్టన్నా కొంత సహాయం చెయ్యమని అర్థించడం నేరమా? మేనేజ్‌మెంటుకు వ్యతిరేకిస్తున్న విషయమేముంది ఇందులో?"

అమాయకంగా ప్రశ్నించే సుబ్బారావు వైపు చూచి, దిన్నగా నవ్వుకున్నాడు దంద్రం.

"చూడు బ్రదర్: ఇలాంటివి అధికారుల్తో జర్చించడమంటే సామాన్యుడికి పాముతో చెలగాట మాడుతున్నట్లే. ఒక కొత్తవాడ్ని జేర్చాలన్న పాతవాడ్ని పీకి వెయ్యాలన్న వారి యి ష్టా యి ష్టా ల మీద ఆ ధా ర పడివుంది. పర్మనెంటు, పెం న వ ర రీ, ప్రావిడెంటుఫండ్ లాన్స్ ఇత్యాది ప్రభుత్వ నిబంధనలేవీలేవు. స్వేచ్ఛాసంస్థ ఇది. కారణం అనేది దొరకాలేగాని, అయినంతవరకూ పెకిత్యాలనే వారి వుద్దేశ్యం. వాళ్ళను అడిగే శక్తి మనకు లేదు.

"అలా అని ఎంతకాలం, ఎంతమంది అదార్యులిలా నష్టపడతాలంటావ్? ఒక వర్కర్ పోయినా ఇంకొకడు వస్తాడు. ఇలా దిక్కు లేని పక్షాల్లా తయారవడానికి ఆధారకులెవరూ?

మనమే! ఉ ద్యో గా లూ డు తా యి సీ. ఆ తర్వాత బ్రతికి బట్టకట్టలేమని భయపడి పనుకంజ వేయబట్టే ఇలాంటి మోసాలు జరుగుతున్నాయి. మన న్యాయమైన కోర్కె లేవో ఉమ్మడిగా వాళ్ళకి నివేదించడానికే ఇంతగా భయపడాలా? లాభాలార్జించడమే గాని, అని ఎవరి ద్వారా వస్తున్నాయో గ్రహించి, వారికి కావలసిన సౌకర్యాలేం టివో పూహించ్మాత్రంగానైనా గ్రహించే శక్తి ఆ అధికారులకులేవు". ఆవేశంతో గుండెలు ఎగిసిసడుతుండగా పలికాడు సుబ్బారావు.

"అ యి తే ఈ విషయాన్ని వివరంటూ తెల్పదల్చుకున్నావా?" వాదించి లాభం లేదని సూటిగా ప్రశ్నించాడు దంద్రం.

"అవును" గంభీరంగా దృఢంగా పలికాడు సుబ్బారావు.

"హుం నీ ఆశయాన్ని ఆహోదనని నేను అభినందిస్తున్నాను బ్రదర్! నువ్వు ఇదే మాటపై నిలబడగలవా? అటూ, పోటు లకు తట్టుకోగలవా? నీకా అత్మ స్థయిర్యముంటే ప్రయత్నించు. నా సానుభూతి స హ కా రా లెప్పుడు ఉంటాయి. నేను మటుకు నలుగురితో నారాయణఆనే వాడ్ని వి గుర్తుం చుకో," లేస్తూ పలికాడి దంద్రం.

"చాలు దంద్రా ... మనస్సూటిగా పలికే నీ మాటలు చాలు" అంటూ పుత్సాహంగా కదిలాడు సుబ్బారావు.

* * *

"సార్! జనరల్ మేనేజర్‌గారు మిమ్మల్ని పిలుస్తున్నారు."

ఆఫీస్ బ్యూస్ అప్పలస్వామి పిలువుకి. చేస్తున్న పని ఆపి తలెత్తి చూసాడు సుబ్బారావు.

ఆ సెక్షన్‌లో చాలామంది కళ్ళ అతనిమీదే ఉన్నాయి. సామాన్యంగా వర్కర్స్ డైరెక్టుగా మేనేజర్‌ను కలుసుకోనే అవకాశం ఉండదు. పరిద్దరిమధ్య మేస్త్రీ అనేదిన్నపై జి ఆఫీసరొకడుంటాడు.

ఆ సెక్షన్‌లోని అన్నిబాధ్యతలూ అతనివే మేనేజర్ ఏదన్నా చెప్పదలచు కున్నాడంటే మేస్త్రీని పిలిపించి చెప్పిస్తాడు. డైరెక్టుగా

(మిగతా 5 వ పేజీలో)

## విజ్ఞాన శాస్త్రం గురించి లెనిన్

"అతీత మానవమూ, అద్భుతము నైన భవిష్య కథనం వట్టి కట్టుకథ. కానీ, శాస్త్రవిహితమైన భవిష్యకథనం సత్యం."

"ప్రకృతిలోని అనేక అద్భుత విషయాలను మానవమేధ కనుక్కొంది. ఇంకా ఎన్నింటినో కనుక్కొంటుంది. ఆ విధంగా ప్రకృతిమీద తనఅధికారాన్ని పెంచుకొంటుంది.

"ప్రకృతి శాస్త్రాలలో ఇటీవల లభించిన పరిశోధన పరిణామ - రేడియమ్, ఎలక్ట్రాన్‌లు - మూల పదార్థాల పరివర్తన పొందడం - మార్క్స్ యొక్క గతిశాస్త్రిక భౌతిక వాదాన్ని అద్భుతంగా ధృవీకరిస్తున్నాయి." "పెట్టుబడిదారీ విధానం అంతిం చిపోతున్న సంస్కృతిని యావత్తునూ పుచ్చు దానియొక్క శాస్త్ర విజ్ఞానాన్ని, సాంకేతిక తత్వవేత్తల మైత్రిని అజ్ఞాన తిమిర శక్తులేవీ నిగ్రహించలేవు."

"మనం తీసుకోవాలి. అని లేకుండా కమ్యూనిస్టు సమాజాన్ని పునం నిర్మించలేము."

"కమ్యూనిజాన్ని నిర్మించేందుకు మనం విజ్ఞాన శాస్త్రాన్ని సాంకేతిక విజ్ఞానాన్ని పూర్తిగా వుపయోగించుకోవాలి..."

"కర్మాగారాలనూ, రైళ్ళనూ, విద్యుత్తు మీద నడిపి స్తే, పనిపరిస్థితులు, చాల ఆరోగ్యవంతంగా వుంటాయి. ఇ క లాది కార్మికుల్ని పొగ, బూడిద, మురికి పీడనుండి విముక్తి కానిస్తాయి. మురికిగా, అసహ్యంగా వుండే వర్క్‌షాపుల్ని మానవోచితం అయిన, శుభ్రంగా, సుందరంగా వుండే లేబరేటరీలనుగా త్వరగా మారుస్తాయి."

"పేదరకమైన దారిద్ర్యం, రోగాలు, రొంప తుదముట్టాలంటే శాస్త్రవేత్తలూ, కార్మికులు, సహకరించి పని చెయ్యాలి. చేస్తారు. శాస్త్రవేత్తల, శ్రామికవర్గం సాంకేతికవేత్తల మైత్రిని అజ్ఞాన తిమిర శక్తులేవీ నిగ్రహించలేవు."

ప్రమాద వాత్తు న ష్ట పో కే దాగుపరతే దిక్కేలేదు. అబ్బరికి వాడ్ని అన్యాయంగా తీసేసినా అడిగే దిక్కులేదు. ఇలా దిక్కు లేని పక్షాల్లా తయారవడానికి ఆధారకులెవరూ?

మనమే! ఉ ద్యో గా లూ డు తా యి సీ. ఆ తర్వాత బ్రతికి బట్టకట్టలేమని భయపడి పనుకంజ వేయబట్టే ఇలాంటి మోసాలు జరుగుతున్నాయి. మన న్యాయమైన కోర్కె లేవో ఉమ్మడిగా వాళ్ళకి నివేదించడానికే ఇంతగా భయపడాలా? లాభాలార్జించడమే గాని, అని ఎవరి ద్వారా వస్తున్నాయో గ్రహించి, వారికి కావలసిన సౌకర్యాలేం టివో పూహించ్మాత్రంగానైనా గ్రహించే శక్తి ఆ అధికారులకులేవు". ఆవేశంతో గుండెలు ఎగిసిసడుతుండగా పలికాడు సుబ్బారావు.

"అ యి తే ఈ విషయాన్ని వివరంటూ తెల్పదల్చుకున్నావా?" వాదించి లాభం లేదని సూటిగా ప్రశ్నించాడు దంద్రం.

"అవును" గంభీరంగా దృఢంగా పలికాడు సుబ్బారావు.

"హుం నీ ఆశయాన్ని ఆహోదనని నేను అభినందిస్తున్నాను బ్రదర్! నువ్వు ఇదే మాటపై నిలబడగలవా? అటూ, పోటు లకు తట్టుకోగలవా? నీకా అత్మ స్థయిర్యముంటే ప్రయత్నించు. నా సానుభూతి స హ కా రా లెప్పుడు ఉంటాయి. నేను మటుకు నలుగురితో నారాయణఆనే వాడ్ని వి గుర్తుం చుకో," లేస్తూ పలికాడి దంద్రం.

"చాలు దంద్రా ... మనస్సూటిగా పలికే నీ మాటలు చాలు" అంటూ పుత్సాహంగా కదిలాడు సుబ్బారావు.

* * *

"సార్! జనరల్ మేనేజర్‌గారు మిమ్మల్ని పిలుస్తున్నారు."

ఆఫీస్ బ్యూస్ అప్పలస్వామి పిలువుకి. చేస్తున్న పని ఆపి తలెత్తి చూసాడు సుబ్బారావు.

ఆ సెక్షన్‌లో చాలామంది కళ్ళ అతనిమీదే ఉన్నాయి. సామాన్యంగా వర్కర్స్ డైరెక్టుగా మేనేజర్‌ను కలుసుకోనే అవకాశం ఉండదు. పరిద్దరిమధ్య మేస్త్రీ అనేదిన్నపై జి ఆఫీసరొకడుంటాడు.

ఆ సెక్షన్‌లోని అన్నిబాధ్యతలూ అతనివే మేనేజర్ ఏదన్నా చెప్పదలచు కున్నాడంటే మేస్త్రీని పిలిపించి చెప్పిస్తాడు. డైరెక్టుగా

(మిగతా 5 వ పేజీలో)


NEW LIGHT ON

Counter-revolutionary activities of Mao Tse Tung and his clique

**Peking's Provocation**

pp. 12, Rs. 0-10

This is the reproduction of an important article, published in Pravda on March 18, 1969, containing facts about events on the Soviet-Chinese border and throwing new light on the intentions of Mao Tse Tung and his clique.

EXPECTED SOON

MAO TSE TUNG DOES NOT CARRY FORWARD CULTURAL REVOLUTION BUT ORGANISES COUNTER REVOLUTIONARY PUTSCH

BY. WANG MING

Member of the Central Committee of the Communist Party of China, Veteran revolutionary well-known in the international communist movement

Rs. 0-10

This is a most important book of current interest which throws new light on the counter revolutionary activities of Mao Tse Tung and his clique in the Chinese Communist Party written by a veteran leader of the Communist Party of China

BOOK YOUR ORDERS WITH

VISALAANDHRA PUBLISHING HOUSE, Eluru Road Centre — Vijayawada - 2.

VISALAANDHRA BOOK HOUSE. Sultan Bazar - Hyderabad.

ADMARK


## దేశాలు-వాటిపరిచయం -29

# జపాన్

జపాన్. ఆసియా ఖండపు తూర్పు భాగంలో పసిఫిక్ మహాసముద్రంలో వ్యాపించి వున్న స్వతంత్ర దేశం. ఈ దేశ జాతీయ నామం 'నిప్పన్' జపాన్ అతి ప్రాచీనవర్ధిత సంస్కృతిగలదేశం. ఈదేశంలోచెప్పుకోదగ్గ ఖనిజ సంపదలేదు అయినప్పటికీ బ్రహ్మాండమైన పారిశ్రామిక దేశంగా రూపొందింది. దుర్క్రమణ తత్వంతో జపాన్ పైనిక పాలకులు సంపాదించిన సామ్రాజ్యం రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కుప్పలాగా కూలి పోయింది. జపాన్ ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాల్లో నేడు అద్భుతమైన ప్రయోగాలు జరుగుతున్నాయి.

జపాన్ 4223 దీవుల సముదాయం. దేశ ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులు పెద్ద దీవుల్లో నివసిస్తున్నారు. ఈదేశ వైశాల్యం 1,47000 చదరపు మైళ్లు. జనాభా 10 కోట్లు. ముఖ్య పట్టణం టోకియో ఒక కోటి 10 లక్షల జనాభా ఉన్నటోకియో నగరంప్రపంచ నగరాలన్నింటిలోకి పెద్దది.

తూర్పు దిక్కులోసూర్యుడుతొలుదొల్తుగా జపాన్ దేశంలో ఉదయిస్తాడు. అందుచేతనే ఈ దేశానికి ఉదయించుతున్న సూర్యుని దేశం అని పేరు వచ్చింది.

జపాన్ ప్రకృతి దృశ్యాలు కడు రమణీయమైనవి. కొండలు, పర్వతాలు, చిన్న చిన్న సెలయేర్లు దేశమంతా వ్యాపించి వున్నాయి. పీటితో పాటు 150 అగ్నిపర్వతాలు కూడా జపాన్‌లో వ్యాపించి వున్నాయి. ఈ దేశంలో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి.

### జాతులు, మతాలు

జపాన్ ప్రజల్లో 99 శాతం జపానీస్ జాతికి చెందినవారే. వీరు మంగోలియన్ జాతీయ కుటుంబానికి చెందినవారు: గుండ్రని ముఖాలు చిన్నకళ్ళు, నునుపుపద్రపాయ గలిగి పొట్టిగా వుంటారు. జపాన్‌లో 6 లక్షలమంది కొరియన్‌జాతీయులు, 5 లక్షలమంది చైనీస్ జాతీయులు, వేలాదిగా 'ఐను' అను ఆదిమ జాతివారుకూడా జీవిస్తున్నారు.

జపాన్ ప్రజల్లో 10 శాతం బౌద్ధమతస్థులు 50శాతంషింటో మతస్థులు షింటో(జపానీస్ జాతీయ మతం. 36 శాతంపై చెప్పిన రెండు మతాలను అవలంబించే వారు. ఈ దేశంలో క్రిస్టియానిటీ కూడా కొలదిగా వ్యాప్తిలో వుంది.

### చరిత్ర

క్రీ. పూ. 660 లో జపాన్‌లో రాజరిక వ్యవస్థ ఏర్పడింది. నాటినుండి నేటివరకూ ఆదేశంలో రాజరికపాలన ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే వుంది. జపాన్ సామాజిక జీవితంపై చైనీస్ సాంస్కృతిక ప్రభావం మిక్కుటంగా వుంది. క్రీస్తు శకారంభం తరువాత కొరియానుండి బౌద్ధమతం జపాన్ దేశంలో ప్రవేశించింది.

జపాన్‌తో వర్తక సంబంధాలు ఏర్పరచుకొనే నిమిత్తం అమెరికా ఒక నౌకా దళాన్ని 1853 లో ఆదేశం పంపింది (ఆనిరిజోన రువ బడే ఓడలను జపాను వారు మాడడం అదే ప్రథమం) దీనితో పాశ్చాత్య రాజ్యాలతో జపాన్ సంబంధాలు త్వరితంగా పెంపొందాయి. దీని ప్రభావం వల్లనే 12 వ శతాబ్దం నుండి రాజ ప్రతినిధులుగా సర్వాధికారాలను చెలాయిస్తున్న షోగన్ల (హ్యూడల్ సైనిక వర్గాల) పాలనను 1867 లో క్రోడీకరించి రాజే సర్వాధికారాలను స్వీకరించాడు.

1552 లో పోర్చుగీసు వర్తకులు అటు తర

# విశాలాంధ్ర సాహితీ వేదిక

# కన్నడ సాహిత్యం: నాటకరంగం

గత రెండు వారాలలో ఆధునిక పంజాబీ, కేరళ సాహిత్యరంగాలలో వ్యక్తమౌతున్నకొన్ని ధోరణుల గురించిన వ్యాసాలను అందించాము. ఈ వారం కన్నడ సాహిత్యంలో నాటకరంగం ఏ విధంగా అభివృద్ధిచెందింది ప్రస్తుతం ఏ పరిస్థితిలోఉన్నదీ తెలిపే ఈవ్యాసాన్ని మీముందుంచుతున్నాం.

కన్నడ సాహిత్యం చాలా ప్రాచీనమైనది కంద పుష్పకర్గినది. వైవిధ్యం కల్గినది.

దాదాపు1200సంవత్సరాల గ్రంథస్తమైన చరిత్ర కల్గినది తైనుల కాలం నాటి మహాకవులు. పండితులు అయిన పంప, రాణ్ణ, జాణ, మొదలైన వారేగాక బసవేశ్వర, హరిహర రాఘవాంక మొదలైన వీరశైవ కాలం నాటి కవులు, కుమారవ్యాస, లక్ష్మీస, పురందరదాస మున్నగు బ్రాహ్మణకాలంనాటి కవులు, ఈ అందరూ కన్నడ సాహిత్యాన్ని సంపద్వంతం చేయడమేగాక ప్రపంచ సాహిత్యంలో సముచిత స్థానాన్ని కన్నడభాషకు సంపాదించి పెట్టారు.

మొదటినుండి కన్నడ పద్య రచనలో వారు వివిధ ప్రక్రియలను వారుకలోనికి తీసుకొని రావడంలో అద్వితీయమైన కృషి చేశారు. తంపు, వృత్తాలు, కందాలు, త్రిపాదములు, షట్పదములు, రాగలి, వచన, సులాదీలు, యుగదాహోగాలు, మొదలైన వివిధ రీతులలో కవిత చెప్పారు. కాని కన్నడ సాహిత్యంలో నాటక ప్రక్రియ ఎందుకుచాలా కాలం తలెత్తలేదో యిప్పటికీ అనూహ్యంగానే ఉంది. ఇతర సాహిత్య రూపాల సంగతి అటుంచి పద్య సాహిత్యంలో, నాటకం మహోత్తమమైనదిగా చిరకాలం నుండి కీర్తింపబడుతూ ఉన్నప్పటికీ, కన్నడ భాషలో ఈ రచన ప్రక్రియరావడానికి చాలా కాలంపట్టింది.

## అనుకరణ

కన్నడ భాషలో లభించే ప్రాచీన నాటకం శంగరార్య విరచిత "మిత్రవింద గోవింద" ఇది17 వ శతాబ్దంలోనిది. ఇదికూడా స్వీయ రచనకాదు శ్రీ హర్ష వ్రాసిన సంస్కృత నాటకం "రత్నావళి"కి అనువాదం కాదుకాని అనువరణ అని చెప్పవచ్చు.. 12 వ శతాబ్దానికి చెందిన కర్ణపార్య "మారవి-మాధవ" అను నాటకాన్ని కన్నడ వ్యాకరణ పండితుడు శేషరాజ్ (13 వ శతాబ్దం) "సుభద్రాహరణ" "ప్రబోధ చంద్రోదయ" అను రెండు నాటకాలను వ్రాశారు. ఈ నాటి కన్నడ పండితులు, విద్యార్థులు, తగు శ్రద్ధ చూపించకపోవడం వలన, ఈ రెండు నాటకాలపై ఇంతవరకు ఎట్టి పరిశోధన జరగలేదు. ఇవి వెలుగులోనికి రాలేదు.

కన్నడ కవులలో ఎక్కువ మంది సంస్కృత నాటకాలనుబాగాచదివేవారనిభాస, కాళిదాస, భవభూతి, భట్ట నారాయణ మొదలైన మహామహుల నాటకాలతో వారికి బాగా పరిచయం ఉండేదని చెప్పాడానికి కన్నడ సాహిత్యంలో చాలా ఆధారాలున్నాయి.

అంతేకాక నాటకకళ, సాంకేతిక వివరాలు, ప్రయోగాలలో బాగా ఆరితేరినవారున్నారని చెప్పడానికి ఉదాహరణలున్నాయి. అయితే వీరు నాటకాలు ఎందుకు రాయలేదు అన్నది సమస్య.

ఈప్రశ్నకు ఇప్పటికీ తగు సమాధానం లభించలేదనే చెప్పవలసి వుంటుంది. అయినప్పటికి "మిత్రవింద గోవింద" అన్న నాటకమాత్రం కన్నడసారస్వతంలోని తొలి నాటకంగామాత్రం చెప్పవచ్చు.

కన్నడ తొలినాటకానికి మలినాటకానికి మధ్య దీర్ఘవ్యవధిఉండటం అసక్తికరంగా కనుపించే విషయం. అయితే ఈ మధ్యలోగా ఎక్కువ నృత్యనాటికలు జానపద నృత్యాలు, భాగవతాలు, యక్షగానాలు బయలాట, దొడ్డాట, వన్నత బహుళ వ్యాప్తంలో ఉన్నట్లు కనుపిస్తుంది.

ఈ అన్ని రూపకాలూ, నేటి నాటకానికి ప్రాతిపదికలు, పూర్వ రంగాలు అని చెప్పవచ్చు. మానవ జీవిత ఉద్వేగాలను సంగీత, నృత్యాల ద్వారా ఈ అన్ని రూపకాలూ అత్యద్భుతంగా ప్రదర్శించేవి, తోలుబొమ్మలు, ధ్వన్యనుకరణ మున్నగునవి కూడా ఆరోజులలో ప్రజలలో ఎక్కువ ఆసక్తిదాయకమైన కళారూపాలు.

సంగరార్య తరువాత 200 సంవత్సరాలకు ఆయన అడుగుజాడలలో చాలామంది నాటక రచయితలు బయలుదేరారు, మైసూరు మహారాజుల పోషణలో ఉంటూ 19 వ శతాబ్దిలో మొదట రెండు దశాబ్దాలలో వీరు అనేక సంస్కృత నాటకాలను కన్నడ భాషలోకి అనువదించారు.

ఈ అనువాదాలలో బసవప్పశాస్త్రి అనువదించిన "అభిజ్ఞాన శకుంతల" చాలా ప్రశంసనీయమైన నాటకమని చెప్పవచ్చు. ఈ నాటకాను వాదానికిగాను బసవప్పశాస్త్రికి "అభినవ కాళిదాసు" అనుపేరు వచ్చింది.

ఉత్తర కర్ణాటకలో తుర్మారి శేషగిరిరావు కూడా శకుంతల నాటకాన్ని కన్నడ భాషలోకి అనువదించారు. ఇది కూడా చాలా ప్రఖ్యాతి వహించింది. ఇందులో పద్యాలు బదులు పాటలు ప్రవేశపెట్టి, ప్రదర్శన యోగ్యంగా తయారు చేయడంతో మరింత జనరంజకమైంది ఈ నాటకంలోని అనేక శ్రావ్యమైన పాటల బాణీలను ఆ తరువాత కీ॥ శే॥ అన్న సాహెబ్ కిర్లోస్కర్ తన సంగీత నాటకాలలో ప్రవేశపెట్టారు.

ఇదే సమయంలో ప్రఖ్యాత ఇంగ్లీషు నాటకకర్తలు, కవులు అయిన షేక్స్పియర్, గోల్డుస్మిత్ మున్నగు వారి రచనలను ఎలా వుండు కన్నడ భాషలోకి అనువదించారు. ఇందలి పాత్రలను కన్నడ వాతావరణానికి అనుగుణంగా తీర్చిదిద్దడంతో తదాత్మ్యం సాధించడం జరిగింది.

సంస్కృత, ఇంగ్లీషు నాటకాలు కన్నడ భాషలోకి వచ్చి ప్రచారంగా ప్రతిభావంతులు, వ్యుత్పన్నులయిన కన్నడరచయితలు పలువురు బయలుదేరి స్వతంత్రంగా నాటకాల రచనకు పూనుకున్నారు. అద్భుతమైన ఇరవయవంలో నాటక ప్రదర్శనకు అనేక రంగస్థలాలు ఏర్పడినాయి. కళాకారులను, నాటకకర్తలను ఆకర్షించడం మొదలు

## శ్రీ పి. జి. వైద్య

తర్వాత కాలం ఈ నాటక కంపెనీలు కన్నడ నాటక రంగంలో ధృవతారలుగా వెలిగాయి. కన్నడ నాటకరంగాలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందాయి. అనేక పౌరాణిక నాటకాలు కన్నడ సాహిత్యాకాశంలో నక్షత్రావళి ప్రకాశించాయి.

## సాంఘిక నాటకాలు

1920 - 1930 మధ్యకాలంలో అనేక చారిత్రక నాటకాలు, సాంఘిక నాటకాలు విరివిగా వచ్చాయి. 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటం కిట్టూరి చెన్నమ్మ ఎచాదమనాయక, టిప్పుసుల్తాన్, నరగుండ బందయ్య, మున్నగు వీరుల కథాంశాలతో వ్రాసిన నాటకాలు బహుప్రసిద్ధి పొందాయి, ప్రజలలో దేశభక్తి జాతీయభావాలను మాతృదేశ ప్రేమను రగుల్గొల్పి కలగాయి.

ఇదే కాలంలో "విషమవిజయ", "క్షణసంభ్రమ"; "సంసార నౌక" మున్నగు సాంఘిక నాటకాలు ప్రఖ్యాతి పొందాయి.

ఎ. వి. వరదాచారి, మహమ్మద్ పీర్, హిందిగూర్, హిరణ్యమ్మ, సింహ, గుబ్బి వీరన్న, మాస్టర్ వామనరావు, మున్నగు సుప్రసిద్ధ నటులు కన్నడ నాటక రంగాన్ని అలంకరించారు, ఈ నాటకాలు, ఈ నటులు కర్ణాటకంలోనేగాక యావత్తు దక్షిణాదిలోను గొప్ప సంచలనం కల్గించాయి. నాటకాలపట్ల ఎంతో ఆసక్తి కల్గించాయి.

ఈ నాటకాలు ఎంతో ఉద్వేగ పూరితంగా, ధారా ప్రవాహ శైలితో, గంభీరమైన సంభాషణలతో, కర్ణపేయమైన సంగీతంతో కన్నులుమిరుమిట్లు గొలిపే సెట్టింగులు, రంగురంగుల దుస్తులతో బ్రహ్మాండంగా ఉండి, ప్రజలను ఉర్రూతలూగించేవి.

రాత్రిళ్లెల్లార్లు ప్రేక్షకులు కూచుని ఆనందించాలి గనుక ఇవి బహుదీర్ఘంగాను, మందగమనంతోను నడిచేవి.

## ఆధునిక నాటకాలు; ఏకాంకికలు

ఇంగ్లీషు విద్యనభ్యసించినవారు రావడంతోనే పాశ్చాత్య నాటకాల ప్రభావం కన్నడ సాహిత్యంలో ప్రవేశించింది. ఇంగ్లీషు పండితుడు శ్రీ టి. పి. కైలాసం (బెంగుళూరు) (ప్రొఫెసర్ రంగాచార్య అద్య (శ్రీరంగ దార్వాడ్) శ్రీ కోటి శివరామకరంత (పుత్తూరు) మున్నగు నాటక కర్తలు ఇబ్సన్ బెర్నార్డుషా మున్నగువారి నాటకాల పద్ధతిలో అనేక సాంఘిక నాటకాలను రచించారు.

"కాలు - గట్టి" అని శ్రీ కైలాసం రచించిన తొలి నాటకం. కన్నడ సాంఘిక నాటకాలన్నిటిలో అత్యుత్తమమైన నాటకంగా పేరు గడించింది. నాటక రచయితలలో శ్రీ కైలాసం అగ్రగణ్యుడని నిరూపించింది.

"కాలు-గట్టి" నాటకప్రదర్శనమూసిన కీ॥శే॥ సి ఆర్. రెడ్డి "శ్రీ కైలాసం రచించిన ఈ నాటకమంత నిర్దుష్టమైన నాటకం మరొకటి లేదు, ఇది అద్వితీయం" అని అన్నారు. 'శ్రీకైలాసం' నాటక రంగాన్ని దృష్టిలో పెట్టుకొని నాటకరంగం కోసం వ్రాస్తారు. తప్పితే గ్రంథాలయానికి ఉద్దేశించికాదు. ఆయన ఒక నటుడుగా ఇతర నటకులకు ఈ నాటకాన్ని వ్రాశారు. అంతేకాని పండితులకోసం ఒక పండితునిగా దీనిని వ్రాయలేదు" అని కూడా ప్రశంసించారు.

ప్రొఫెసర్ అద్య వ్రాసిన "హరిజన పోరాటం" అన్న నాటకం శ్రీ కరంత్ వ్రాసిన "గర్భగుడి" మున్నగు నాటకాలు వరాతన సంప్రదాయాలలో పెరుగుతూ వచ్చిన కన్నడ ప్రజలలో పెద్ద భావవిప్లవాన్ని తీసుకొనివచ్చాయి.

ఈ పై యిద్దరు రచయితలు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, సాంఘిక దురాచారాలను తూర్పారబట్టి వాటిపై యుద్ధం ప్రకటించారు. కన్నడదేశాలలో సంస్కరణ ఉద్యమానికి వీరు ఈనాటకాల ద్వారా ఎంతగానో కృషిచేశారు.

శ్రీ ఎస్. కృష్ణారావు, సుప్తి వెంకటేశ అయ్యంగార్, ఎస్. కస్తూరి, కీరసాగర్, పర్వతవాణి, కైవారి రాజారావు, డి. ఆర్. బెంద్రి, కె. వి. పుట్టప్ప తదితరులు, చాలా విలువైన నాటకాలను రచించి కన్నడ సాహిత్యాన్ని, ఎంతో సంపద్వంతం చేశారు.

ఏకాంక నాటకాలు కన్నడనాటక సాహిత్యంలో, నాటకరంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని రచించాయి. ఏకాంకికాలు వృత్తి నాటకరంగం క్షీణతకు, ఔత్సాహిక నాటకరంగ ప్రాదుర్భావానికి ప్రతీకలని చెప్పవచ్చు.

ఏకాంకిక నాటకాలు రంగస్థలంపై ప్రదర్శన యోగ్యమైనవిగాను వృత్తినాటక కంపెనీలు ఎన్నడూ ఎంతలేదు, కాగా నాటక రచయితలందరూ ఏకాంకిక రచయితలు అయిపోవడంతో వృత్తినాటక కంపెనీలు ఒక్కటొక్కటిగా అస్తమించాయి.

స్కూళ్ళు, కాలేజీలలో మాత్రం ఏకాంకిక నాటికలు బహుళవ్యాప్తి పొందాయి, ఈనాడు కన్నడ భాషలో వందలాది నాటక రచయితలు ఉన్నప్పటికీ వీరు రచించుతున్న నాటకాలలో ఎక్కువ శ్రావ్య నాటకాలుగా కవిని ఆనందించే నాటకాలుగా మాత్రంమే ఉంటున్నాయి తప్పితే ప్రదర్శన యోగ్యంగా మాత్రం ఉండటంలేదు. ప్రజల అభిరుచి మార్పు చెందడంవలన కూడా స్టేజీ నాటకాలు చెనుకబడ్డాయి.

భాగవతార్ - ఆట, జానపద నృత్యం, బయలాట (వీధినాటకం) తోలుబొమ్మలాట: ధ్వన్యానుకరణ మున్నగు ప్రాచీనకళారూపాలలో ప్రేక్షకాదరణ కన్నడ నాటకం అందుచే దీని భవిష్యదాభివృద్ధికి, సంపద్వంతం గావడానికి ఎంతో అవకాశం ఉంది. అయితే నేడు నిరుపమాన వ్యామోహంలోపడి కొట్టుకొనిపోతున్న యువతరం, విద్యార్థుల పైఖరిమారి, వారిలో కళలపట్ల అభిరుచి పెంపొందడం అవసరం.

—దక్కన్ హెరాల్డ్
ఏప్రిల్ 3 సౌజన్యంతో

# సరోజినీ నాయుడు
# భారతదేశపు కవికోకిల

ఈఏడాది సరోజినీ నాయుడు 90 వ జన్మదినోత్సవం జరుపబడుతుంది. గొప్ప దేశభక్తురాలూ, ప్రసిద్ధకవయిత్రి అయిన యీ భారత మహిళకు సోవియట్ యూనియన్‌లో ఎంతో గౌరవం చూపబడుతుంది.

సరోజినీ నాయుడు వ్రాసిన పద్యాలు రమారమి 150 వున్నాయి. వానిని సోవియట్ యూనియన్‌లో విశేషంగా చదువుతున్నారు. మాస్కో విశ్వవిద్యాలయానికి చెందినప్రాచ్య భాషాసంస్థవంటి ఉన్నతవిద్యా సంస్థలలో, లెనిన్‌గ్రాడ్, తాష్కెంట్, దుషాంబే, సమర్కండ్ విశ్వవిద్యాలయాలలో, సోవియట్ విజ్ఞానపరిషత్తుకుచెందిన పదిశాఖ పరిశోధన సంస్థలలో ప్రాచ్య భాషా పండితులయిన విద్యార్థులు వీరిని అధ్యయనం చేస్తున్నారు.

ఈ కవయిత్రి జీవితంగురించి, ఆమె రచనలను గురించి సోవియట్ శ్రోతలకోసం ప్రత్యేక రేడియో కార్యక్రమాలు ఏర్పరచబడినాయి సోవియట్ పత్రికలు ఆమెను గురించి వ్రాశాయి, "భారతదేశంలో మహిళా ఉద్యమానికి ప్రారంభకురాలు" అనే పేరున "ప్రపంచ మహిళ"అనే పత్రిక ఒక వ్యాసం ప్రచురించింది. ఈ అసాధారణ దేశభక్తురాలికి జోహారులు సమర్పించింది. ఈ ఏడాది చాలా సోవియట్ పత్రికలూ, మేగజైన్‌లూ ఆమె కవితలపై ప్రత్యేక వ్యాసాలు ప్రకటించడానికి సంకల్పించాయి

ఆమె గేయాల రష్యను అనువాదాలను చదివిన సోవియట్ పాఠకులు వానిలోని జాతీయ భావాలకు, విస్పష్టమైన లయకు మాధుర్యానికి ముగ్ధులవుతున్నారు. ఆ గీతాలలోని విజ్ఞానపు విలువలు వానిలోని ఆకర్షణకు మరో కారణం ప్రతిభావంతులయిన, భారతప్రజల నిత్యజీవితాలనూ, కృషినీ వివిధ దృక్కోణాలనుంచి అవి చదువరులకు చూపుతాయి. సముద్ర తీరాన జీవిస్తూ, సముద్రాన్ని ఎంతగానో ఆరాధించే రష్యనులు, ఇస్తోనియన్‌లు, యుక్రేనియన్లు అజర్‌బైజానియన్లూ సరోజినీ నాయుడు వ్రాసిన "కోరమండల్ కోస్తాలోని పల్లెకార్" అనే పద్యంలోని భావుక పాత్రల మనోభావాలనూ, సహవాస జీవనంలో ఇలమూ, ధైర్యమూ కూర్చుకునే వారి జీవితాలనూ అర్థం చేసుకోగలరు.

ఆమె గేయ సంకలనాలు "గోల్డెన్ త్రెషోల్డ్" 1905 లోనూ, "ది బర్డ్ ఆఫ్ టైమ్స్" 1912 లోనూ, "ది బ్రోకెన్ వింగ్" 1917 లోనూ ప్రచురింపబడి ఆయా దినాలలో గొప్ప ప్రఖ్యాతి పొందాయి, ఆమె భావాత్మక కవితలు ఎంతో మధురంగా, లయగతితో భారతీయ జీవితాన్ని చూపుతుంటాయి. "భారత దేశపు నైటింగేల్" అన్న ప్రశంస యీ కవయిత్రికి ఎంతో తగినదే.

సరోజినీనాయుడు ప్రకృతి వర్ణనలో చాలా నిపుణురాలు, ఆమె భావ గీతాలలో మానవుని

అనుభూతులూ మనోహరంగా చిత్రింపబడ్డాయి. ఈశతాబ్ది ఆరంభంలో భారతదేశంలో మహిళోద్యమానికి పునాదివేసిన యామెనుగా మహిళల విముక్తికోసం పోరాడిన యామెనుగా మహాత్మాగాంధి నాయకత్వంక్రింద జాతీయ విముక్తిపోరాటంలో పాల్గొన్న యామెనుగా ఆమెను సోవియట్ ప్రజలు యెరుగుదురు, అభిమానిస్తున్నారు. భారతమాత నుద్దేశించి ఆమె వ్రాసిన భారతదేశం చాలా అందమయిన గీతం. దేశభక్తిపూరితమైన గీతంగా. స్వాతంత్ర్య యోధులైన ప్రజల గీతంగా నేటికీ సమాదరించుకుంటున్నారు.

నిగళంబుల దేశాలెన్నో
అంధకారమున రోదిస్తున్నాయి.
ఉదయారుణముగాంగ తమ
కొనిపొమ్మని దేవురించుతున్నాయి
అమ్మా, లే. ఈ నిద్రేమిటికే
పలుకుమమ్మ నీ విడ్డలకై

సుప్రసిద్ధ రష్యను కార్మికవర్గ మహాకవయిత్ర మాగ్జిం గోర్కీ స్మృతి సభలో (1936 ఆగస్టు) ఆమె చేసిన ప్రసంగాన్ని సోవియట్ ప్రజలు బాగా ఎరుగుదురు. "స్వాతంత్ర్యంకోసంప్రాణాలనైనా ఇవ్వగలడాలి ప్రజలను ఆయన ఉత్తేజపరచారు. న్యాయంకోసం పోరాడేటట్లు స్త్రీ పురుషులను ప్రబోధించారు. స్వతంత్రులు కండని వారిని ఉద్బోధించారు - అందుచేతనే మాగ్జిం గోర్కీయెడ భారత ప్రజలకు అంత గౌరవం" అన్నారు ఆమె.

భారత దేశం స్వాతంత్ర్యం పొందాక ఆమె తన రాజకీయ కార్యకలాపాలు మానలేదు, ఆమె ఉత్తర ప్రదేశ్‌కు గవర్నరుగా ఎన్నుకోబడ్డారు. భారతదేశంలో మొదటి మహిళా గవర్నరు ఆమె ఆమెను రాష్ట్ర ప్రజలు 'అగ్రసోదరి'నిగా, చాల 'ఇష్టురాలయిన గవర్నరునుగా భావించుకొన్నారు.

ఆసియా ప్రజలలో జాతీయాభిమాన భావాన్ని పునరుజ్జీవింప చేయడం ప్రధాన విషయంగా 1947 మార్చిలో ఆసియా దేశాల మహాసభ జరిగింది. దానికి సరోజినీ నాయుడు అధ్యక్షత వహించారు. దానిలో ఆమె చేసిన ప్రసంగం చాలా విఖ్యాతం. ఆసియా ప్రజలందరికూ ఉమ్మడిగా వుండగల ఒక మహా భవనానికి పునాది గురించి ఆమె మాట్లాడారు. ప్రజాసేవ, తరచు జైలు శిక్షలు, ఆమె బలాన్ని, ఆరోగ్యాన్ని కుంగదీశాయి. 1940 ఫిబ్రవరి 10 న ఆమె జబ్బుపడి 1949 మార్చి 2 న మరణించారు.

భారతీయ విమర్శకులు శ్రీ హెచ్. వి. మాదుర్ ఆమెనుగురించి వ్రాస్తూ "ఆమె జీవితం అసాధారణమైన సుఖాలూ, కష్టాలతో నిండివుంది. ఎంతోవుద్విగ్న హృదయంతో, మహోత్సాహంతో సరోజినీదేవి తన జీవితానికి అంకితమై పోయారు."

భారతదేశంలో మహిళా పుద్యమప్రారంభకురాలయిన యీ సుప్రసిద్ధ కవయిత్రి, ఈ దేశభక్త మహిళ, సోవియట్ ప్రజల హృదయాలను చూరగొంది. ఆమె కవితా ప్రతిభను ధీరజీవితాన్ని కూడా వారు ఎంతో మన్నిస్తున్నారు.

## రచయితలకూ మధ్య సహకారం

సోవియట్ రచయితలకూ - ఆసియా, ఆఫ్రికా దేశాల రచయితలకూ మధ్య సహకారం అనేక అంతర్జాతీయ సదస్సులలో ఈ సంవత్సరంకూడా కొనసాగుతుంది.

వెనెజూలాలో జరిగే ప్రథమ ఆసియా ఆఫ్రికా కవి సమ్మేళనానికి, ఆల్జీరియాలో జరిగే అఖిల ఆఫ్రికా సాహిత్యకళా ఉత్సవాలకు మాస్కోనుంచి ప్రతినిధి వర్గాలు వెడతాయి.

మాస్కోలో జరిగే సోవియట్ సాహిత్య అనువాదకుల అంతర్జాతీయ సమావేశానికి ఆసియా, ఆఫ్రికా ఖండాలనుంచి దాదాపు 20 మంది కవులూ, వచన రచయితలు ఆహ్వానింపబడుతున్నారు అరు నెలల లోపల బ్రిలోరష్యా రాజధాని అయిన మిన్‌స్క్ నగరంలో జరుపబడే "సాహిత్య, విజ్ఞాన శాస్త్ర" అంతర్జాతీయ సమావేశానికి చాలామంది ఆసియా, ఆఫ్రికా రచయితలు హాజరవుతారు.

ఆసియా, ఆఫ్రికా రచయితలతో సోవియట్ సంఘంవారి కమిటీ సమావేశంలో యీ విషయం ప్రకటింపబడింది. ఆ సమావేశం నే డిక్కడ జరిగింది

ఈ సంవత్సరం 21 ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందిన 79 మంది రచయితలకు సోవియట్ రచయితలు ఆతిథ్యం యిస్తారు. 70 మంది సోవియట్ రచయితలు ఆయా దేశాలను సందర్శిస్తారు.

# గ్రంథ సమీక్ష

## వెలుగు బావుటా

(సమైక్యతా సూచిత గేయకావ్యం)

రచన : శ్రీ కె శివారెడ్డి

ప్రచురణ : క్రాంతి సాహిత్య సమితి హైద్రాబాద్

ప్రాంతీయ విభేదాల అగ్గి రగుల్కొన్న సమయంలో సమైక్యతా ప్రబోధానికి వెలువడిన కావ్యం వెలుగుబావుటా. రచయిత శ్రీ కె. శివారెడ్డి. యీ కావ్యంలో అడుగడుగునా ఉత్తేజకరమైన, భావ స్ఫోరకమైన సందేశాన్ని నేటి యువతరానికి అందించాడు.

"పదువన్నవి ఆలోచన కోల్పోడానికై శే ఆ పదువును శ్మశానంలో రగలెయ్యి" అని విద్యార్థులకు కవి హెచ్చరిక చేశాడు.

ప్రపంచపు ఒడి బడిలో
మానవుడు దిద్దవలసిన అక్షరాలు

జాతి పురోగతి బీజాక్షరాలు అని కవి జాతిపురోగతి ప్రధానలక్ష్యంగా నిర్దేశించుతున్నారు.

ఉదయం పదనంపై
పద్మంలా విచ్చుకున్న
విద్యార్థుల హృదయాల్లో
సంకుచిత తత్వంపు
చిచ్చు రేకెత్తించిన
ఆదనిక శక్తి..."

నిర్మూలింపబడాలని, ఇది జాతి శ్రేయస్సుకు దారి తీయకపోగా వినాశనం తెస్తుందని అన్నారు.

గురజాడ ఏమన్నాడో
గోఖలే ఏమన్నాడో
గాంధిజాత ఏమన్నాడో
లోకమాన్య దేమన్నాడో

అదే తాను అంటానని కవి ఎలుగెత్తి చాటుతూ, చీకటిని చెరిగిపోదామని, తెలుగు వాడికి సిగ్గు, ఎగ్గు కలవని, తెలుగువాడే లోకవు వెలుగువాడనీ... ఘాటుదాం రమ్మని అంటూ.

ఎత్తండి, ఎత్తండి
వెలుగు జండా
అందరం మానవులం ...
కాదు పరాయి, వాడునీకు
అని బహిరంగ ప్రబోధించాడు.

ఆంధ్ర తెలంగాణా విభేదాలు, పురోగామి భావాలుకల యువకుల మనస్సులను ఎంత కలవరపరచినవో హృదయవిదారకమైన కావ్యం ఒకమచ్చుతునక. శ్రీ కె.శివారెడ్డి, నాల్గుకోట్ల ఆంధ్ర ప్రజల హృదయంలోను ఈ మూడు నాల్గు నెలలుగా ఘర్షిల్లిన భావాలను తన కావ్యంద్వారా ప్రతిబింబింప జేశారంటే అందులో అతిశయోక్తి ఏమీలేదు.

— పట్టాభి

## టీ కప్పులో తుపాను; అపవాదు

ముద్దు కృష్ణ

పుటలు 108. మూల్యం రు. 2.00
మేలు ప్రతి రు. 3.00
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్,
ఏలూరురోడ్డు, విజయవాడ - 2

అస్తిపరుడైన మందేశ్వరశర్మ అనే ధాంధసుని కొడుకు మధుసూదనరావు బ్రహ్మసామాజికుని కూతురు లీలామణి. మధుసూదనరావు,మిత్రుడు లక్ష్మణరావు బి ఏ, లో సహవిద్యార్థులు.

వేరే కులానికి చెందిన లీలామణిని మధుసూదనరావు ప్రేమించి పెండ్లి చేసుకునే ప్రయత్నంలో ఉంటాడు. ధాంధసుడైన తండ్రి ఆశీర్వాద మెటూరాదు. అస్తి సగమైనా రాబట్టుకోవాలనే ప్రయత్నంలో సహ పాఠకులు ముగ్గురూ కలసి దిన్న నాటక మాడుతారు. లీలామణి భీమా ఏజెంటు పాత్రను నిర్వహించి రసజ్ఞిని అయిన మునలి మందేశ్వరశర్మను వ్యామోహ పరవశునిచేసి, పెళ్లిమీద తింపి మునలాయన మనస్సులో భావ పరివర్తన సాధించడానికి ప్రయత్నిస్తుంది. లక్ష్మణరావు లీలామణి తండ్రిగా మునలి బ్రహ్మసామాజికుని వేషం కడతాడు.

55 ఏళ్ళ మందేశ్వరశర్మ వీరి ఎత్తుగడతో చిత్తయి, కొడుకుకు ఆస్తిలో అర్ధభాగం యివ్వటానికి సిద్ధమవుతాడు. కొడుకు తన యిష్టంవచ్చిన పిల్లను, కులాంతర వివాహమైనా, మతాంతర వివాహమైనా చేసుకోటానికి అంగీకరిస్తాడు.

లీలామణి, లక్ష్మణరావు తమతమ నిజరూపాల్లో బయటపడి మునలాయన్ను క్షమాపణ కోరుకుంటారు. మునలాయన ఉత్తముడు కనుకనే యింతకిష్ట సమస్య యింత తొందరలో యింత సరదాగా టీ కప్‌లో తుపాను వలె సర్దుబాటయిందని ప్రశంసిస్తాడు.

శర్మగారు 'నాటకమైతే అయిందికాని, మా వకడ్‌గా నడిపించారు ;'అని పిల్లలను ఆశీర్వదించి, తన కొడుకూ కోడలు రాజా రాణీ లా హాయిగా కాపురం చేస్తుంటే రాజాది రాజులా ఉంటానంటాడు.

ధాంధసబంధు వర్గాన్ని ఎదిరించి, తన యింట్లోనే వివాహం జరపటానికి నిర్ణయిస్తాడు శర్మ. అంకలూ, గింకలూ, జాన్తానై, రూపాయిలు విరజల్లేస్తాను, డబ్బు గుప్పించేస్తా నంటాడు.

రంజుగా సాగిన సంభాషణలతో వకడ్‌గా నడిచిన నాటకం ఇది.

నాలుగవ సుద్రణకు రావటాన్ని బట్టి యీ నాటకంపట్ల ప్రజలకున్న అభిమానం, వ్యక్తమవుతుంది.

పొరపాటున 62వ పేజీలో మునలి ఆయన అనపలేనిన, మా అమ్మాయిని వీరి కుమారుడు అన్న వాక్యం మణి అన్నట్లు ముద్రింపబడింది.

## అపవాదు

యువకులతోబాటు యువతులూ విద్యాభ్యసంచేసి సమాజంలో సాయిలా పాయిలాగా తిరుగుతే కొందరు స్వార్థపరులువేసే అపవాదులూ, వారే ఆ యువతులపాంగత్యం కోసం రహస్యంగా ప్రాకులాడటం యీ నాటికకు యితివృత్తం. అపవాదులు వెయ్యటంలోనూ, నమ్మటంలోనూ వి దేశీ పదువులు పదువుతున్న వారికీ, యితరులకీ మధ్య వారం పెద్దగా ఉండదు, మనిషి పర్యవర్తన పదువుమీదకన్న వంశాచారం మీద ఆధారపడి వుంటుంది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అభిలషించి నందుకు సంఘం కాదుకూతలు కూసే భయంతో నుయ్యిలోగా ప్రవర్తించరాదని ప్రబోధించటమే యీ నాటక ప్రయోజనం.

అయితే యీ నాటికలో మొదటిదానిలోని సరళగాని సంభాషణా చాతురిగాని లేక ఎక్కడికక్కడే కుంటుపడినట్లు అనిపిస్తుంది.

— ఆరో రా

# తెలుగు యువతకొక విజ్ఞప్తి

(3 వ పేజీ తరువాయి)

సమైక్య ఉద్యమం విఘ్నించుకోవాలి. అభివృద్ధికర శక్తులను ఐక్యం చేసి ఉభయ ప్రాంతాలలోభూస్వామ్యవ్యతిరేక ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్తి చేసేందుకు సన్నద్ధంగా వాలి, అందుకు ఉభయ ప్రాంతాల యువకులు విద్యార్థులు సమైక్యంగావాలి. ప్రత్యేక తెలంగాణావాదం ఉభయప్రాంతాల ప్రజలను చీల్చడమేగాక ప్రజాతంత్ర శక్తులను బలహీనపరచుతుందని గుర్తించాలి.

ఉభయ ప్రాంతాలలోను నిరుద్యోగం, దారిద్ర్యం, ఆర్థిక, సాంఘిక ప్రాంతీయ అసమానతలను నిర్మూలించాలంటే ప్రస్తుతం ఉన్న భూస్వామ్య పాలక వర్గాన్ని గద్దె నుండి దింపి నిజమయిన ప్రజా ప్రభుత్వం ఏర్పరచినప్పుడే సాధ్యమౌతుంది అందుకు రాష్ట్రంలోని కార్మిక, కర్షక మధ్య తరగతి మేధావులందరిని ఐక్య పరచడం ఒక్కటే మార్గం. వామపక్ష ప్రజాతంత్ర శక్తులన్నీ ఒక్క జాటిమీదకు రావడం అవసరం.

సామాజిక శ్రేయస్సు కోసం ఎప్పుడూ ముందుండి పోరాడే విద్యార్థులు. యువకులు నేడు ప్రాంతీయ విద్వేషాల వద్దన్నూహం నుండి బైటపడి, ప్రజాతంత్ర విప్లవ రథ సారథులు కావాలి.

ఆంధ్ర తెలంగాణా అను విభేదం లేకుండా తెలుగు యువకులందరూ సమైక్యమై తమపై నున్న ఈ చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించాలి.

కరణ్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సర్వాయి పాపయల సాక్షీభూతంగా తెలుగు యువత సమైక్యం గావాలి.

11—4—69

# జలియన్‌వాలాబాగ్

(3 వ పేజీ తరువాయి)

లైన భారతీయుల"కు స్వాగతం తెలిపాడు. అదే సమయంలో జాతీయ పోరాటంలో హిందూ-ముస్లిముల సన్నిహితమైత్రి అవశ్యకమని ఆయన నొక్కి చెప్పాడు. "ముస్లిములూ. ముస్లిమేతరులూ 'మైత్రి' ప్రాముఖ్య దేశంలో కష్టజీవులందరికీ విస్తరింపగల దనే ఆశను వ్యక్తం చేశాడు.

1921 లో పెట్రోగ్రాడ్‌లో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మూడవ మహాసభలో ప్రసంగిస్తూ లెనిన్ వలస వ్యవస్థకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో భారతదేశం యొక్క పాత్రను చెప్తూ, ఆ దేశంలో "ఒక మూల విప్లవం - పారిశ్రామిక, రైల్వే కార్మికవర్గం యొక్క పెరుగుదలకు సమంగా పెరుగుతూంది. రెండోవేపున బ్రిటిష్‌వాళ్ళ క్రూర దౌర్జన్య తత్వాలు పెరుగుతున్నాయి. వారంతకంతకు అధికంగా హత్యాకాండకు (అమృతసర్), బహిరంగంగా కొరడా శిక్షల అమలుకూ పూనుకొంటున్నారు" అన్నాడు.

ఆనాటి పరిస్థితులలో సోవియట్ రష్యా భారతదేశానికి నైతికంగానూ, రాజకీయంగానూ మాత్రమే సాయపడగలదు. అది మాత్రం స్వల్పమా? ప్రపంచంలోకల్లా మొదటి సోషలిస్టు రాజ్యం అయిన సోవియట్ రష్యా, దాని నాయకుడు లెనిన్ చేసిన విజ్ఞప్తిని ప్రపంచం యావత్తులోనికార్మికులు, కర్షకులు, మేధావులు, అభ్యుదయ కాముకుల